క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి



వెలిచలమల పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఎన్‌పీకుంట: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్ తనయుడు బీఎస్ అఖీల్ అహ్మద్ ప్రజలను కోరారు. వెలిచలమల పంచాయతీలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్‌నాయక్, గోవిందునాయక్, ఈశ్వర్‌రెడ్డిలతో కలిసి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించి, ఓట్లు అభ్యర్థించారు. బ్యాలెట్ నమూనా పత్రాలను చూపించి 'ఫ్యాన్' గుర్తుకు రెండు ఓట్లు వేసి బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు బోరెడ్డి నాగిరెడ్డి, నీలకంఠారెడ్డి, నారాయణ, అల్లాబక్షు, ప్రశాంత్, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బత్తలపల్లి: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం బత్తలపల్లి, యర్రాయపల్లి, సంజీవపురం గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, మాజీ జెడ్పీటీసీ అక్కిం నరసింహులు, మాజీ ఎంపీటీసీ మాతంగి రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, గొల్లపల్లి నరసింహారెడ్డి, గుర్రం నరసింహారెడ్డి, కోటి సురేష్, ఈడిగ కాశప్ప, సర్పంచులు అక్కిం కాశమ్మ, చెడిపోతుల గోపాల్, వెంకటరెడ్డి, బిల్లే సూరీ, యోగానంద ఆచారీ, షేక్షావలి, ఇక్రీయా, టైలర్ బాబా, మునలప్ప, జమాల్, షాషు, సంజీవ, మండలంలోని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదరిక నిర్మూలన



మరవపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఓబిరెడ్డి

తాడిమర్రి: జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఏబీ ఓబిరెడ్డి పేర్కొన్నారు. మరవపల్లిలో సోమవారం ఆయన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ రోజా రమణి, ఎంపీటీసీ సభ్యులు శాంతమ్మ, నాయకులు తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, శంకర్ రెడ్డి, హనుమంతరెడ్డి, సన్నప్పయ్య, హరి, రాజేంద్రప్రసాద్, శివయ్య, గోపాల్, రాజశేఖర్, ఓం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



చెన్నేకొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చెన్నేకొత్తపల్లి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలు అమలు కావాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నను గెలిపించుకోవాలన్నారు. రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గాలి శ్రీనివాసరెడ్డి, జయరామిరెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, తాతిరెడ్డి, రమణ, వెంకటేష్, సుబ్బరాయుడు, రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అలజడి సృష్టిస్తే చర్యలు

బత్తలపల్లి: గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం ఓబుళాపురం, ఉప్పర్లపల్లిలో తమ సిబ్బందితో కలిసి ఆయన కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశమై సూచనలు చేశారు.

పేదల గుండె చప్పుడు జగనన్న

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్
- జనసంద్రమైన టీ. సదుం



రోడ్ షోలో మాట్లాడుతున్న బీఎస్ మక్బూల్ అహ్మద్



టీ. సదుం రోడ్ షోకు భారీగా హాజరైన జనం

తనకల్లు: రాష్ట్రంలోని పేద ప్రజల గుండె చప్పుడు జగనన్న అని వైఎస్సార్ సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. మండలంలోని టీ. సదుం గ్రామంలో సోమవారం రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. దీంతో టీ. సదుం జనసంద్రమైంది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గజమాలతో సత్కరించారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్లలో 99.99 శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రబాబు మాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు.

మేనిఫెస్టోను మాయం చేసిన ఘనుడు చంద్రబాబు

గతంలో 600 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తరువాత మేనిఫేస్టోనే మాయం చేసిన ఘనడు చంద్రబాబు అని మక్బూల్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు తీసుకొచ్చిన జన్మభూమి కమిటీలు పేదల రక్తాన్ని పీల్చిన సంగతి ఇంకా ప్రజలు మరచిపోలేదని గుర్తు చేశారు. టీడీపీకి ఓటు వేస్తే ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. ఎన్ని కూటములు వచ్చినా, ఎన్ని జెండాలు కట్టినా జగనన్న ప్రభంజనాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ప్రజల అండదండలు, ఆశీర్వాదంతో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, పారిశ్రామికవేత్త, యువ నేత ఎంజీ రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణమ్మ, నాయకులు చిన్నపరెడ్డి, రెడ్డిపీరా, గౌస్‌పీర్, నజీర్, భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ మోహన్, రమణారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రాజారెడ్డి, జవహరుద్దీన్, రమణ, అహమ్మద్‌బాషా, రామిరెడ్డి, అక్బర్, మనోహర్‌రెడ్డి, సుబహాన్, రేవంత్ రెడ్డి, చాంద్‌భాషా, యుగంధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, లతీఫ్‌కుమార్, విద్యాసాగర్, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, రామ్‌దేశాయ్, శ్రీకంఠారెడ్డి, చిదానందరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పవన్, రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, తబ్రేజ్, నిజాం, ముస్తఫా, తాహీర్, సమర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ముదిగుబ్బలో ప్రచారం చేస్తున్న నాయకులు

ముదిగుబ్బ: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థిని బోయ శాంతమ్మను గెలిపించుకుందామని సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని 1,2,3 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రాయుడు, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, కసిరెడ్డి కృష్ణారెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవీ నారాయణ సేవా సమితి సభ్యులు రోగులకు అన్నదానం చేశారు. శ్రీవాసవీ నారాయణ సేవా సమితి సభ్యులు ఓవీ ప్రసాద్, కాకుమాను సాగర్, శ్రీహరి, బాలాజి, బాబు, చిప్పల రఘు, ప్రసాద్, యతిరాజులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి ఓట్లేస్తే పథకాలు గల్లంతు



తాడిమర్రిలో రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



తాడిమర్రిలో రోడ్‌షోకు హాజరైన జన సందోహం

- అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యాన్‌కు ఓటేయండి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతవుతాయని, అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థులతో కలసి రోడ్‌షో నిర్వహించారు. ముందుగా బాణాసంచా కాల్చుతూ, పూలు చల్లుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కేతిరెడ్డికి నీరాజనాలు పలికారు. అనంతరం బస్టాండ్ వద్ద బహిరంగ సభలో ముందుగా కార్యకర్తలు ఎమ్మెల్యేకు గజమాల వేసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు మాత్రమే బాగుపడ్డారన్నారు. నీరు–చెట్టు పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. పింఛన్ కావాలన్నా, ఇతర సంక్షేమ పథకాలు కావాలన్నా లంచాలు లేనిదే పని జరిగేదికాదన్నారు. కానీ జగనన్న లంచాలు, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల ఇళ్ల వద్దే అందించారన్నారు.

మాయల మరాఠీ సత్యకుమార్

ధర్మవరంలో గోనుగుంట్ల సూర్యనారాయణ, పరిటాల శ్రీరాములు, జనసేన నాయకులను చూస్తే జాలేస్తుందని, తనను ఎదుర్కోవడం చేతకాక జెండాలు ఢిల్లీ నుంచి సత్యకుమార్‌ను తెచ్చుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన సత్యకుమార్ కాదని అసత్య కుమార్ అని ఎద్దేవా చేశారు. ఆయన జంతర, మంతర చేస్తాడని, మాయల మరాఠీ అని ఆయన విమర్శించారు. కూటమి నాయకులు ఓటమి భయంతో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 35 మంది ఇన్‌చార్జ్‌లను, ఐదుగురు కేంద్ర మంత్రులను రంగంలోకి దించారన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వైఎస్సార్ సీపీ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు అగిలే శంకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, నాయకులు మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, తాడిమర్రి రమణారెడ్డి, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, యలకశ్రీనివాసరెడ్డి, బండారు నాగభూషణం, బాలకృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, మారకశివారెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, సర్పంచులు పుల్లయ్య, వెంకటనారాయణరెడ్డి, ఆదెప్ప, ఎంపీటీసీలు చంద్రబాబు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి అడుగడుగునా అపూర్వ స్వాగతం

ధర్మవరం అర్బన్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. పట్టణంలోని 29, 30, 31, 32 వార్డుల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. పోతుకుంట రోడ్డులోని గిర్రాజుకాలనీలోని అన్నపూర్ణేశ్వరిదేవి ఆలయం దగ్గర నుంచి ప్రచారం ప్రారంభించి సత్యసాయినగర్, దుర్గానగర్, సుందరయ్యనగర్, రేగాటిపల్లి రైల్వే గేట్ వరకు ప్రచారం చేశారు. ప్రతి వీధిలోనూ ప్రజలంతా పూల వర్షం కురిపించారు. గజమాలలతో ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానించారు. గుమ్మడికాయలు, హారతులతో ఎమ్మెల్యేకి మహిళలు దిష్టి తీశారు. బాణసంచా కాలుస్తూ అభిమానులు జై కేతిరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నమస్కరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, 30వవార్డు కౌన్సిలర్ రమాదేవి, 31వవార్డు ఇన్‌చార్జ్ తోపుదుర్తి వెంకట్రాముడు, 32వవార్డు ఇన్‌చార్జ్ చిల్లా భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, గజ్జల శివ, నాయకులు చాంద్‌బాషా, బడన్నపల్లి కేశవరెడ్డి, గడ్డం కుళ్లాయప్ప, చింతా భాస్కర్‌రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, చందమూరి రాజగోపాల్‌రెడ్డి, అన్నమయ్య నరేంద్రరెడ్డి, గడ్డం కుమార్, తరుణికంటి రమేష్, కృష్ణాపురం జమీర్ అహ్మద్, వంట రమేష్, నరేష్, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భారీ జనసందోహం నడుమ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్



దిగువ చెర్లోపల్లి టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాకు చెందిన పలువురు టీడీపీ నాయకులు సోమవారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఆదినారాయణ, మల్లికార్జుననాయక్, సురేష్‌నాయక్, టైలర్‌రమణతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, కో ఆప్షన్ అల్లాబకష్, నవాజ్ పాల్గొన్నారు.

దిగువచెర్లోపల్లి నుంచి..

కే. బ్రాహ్మణపల్లి పంచాయతీ దిగువచెర్లోపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు సోమవారం వైఎస్సార్‌సీపీ నేత మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ధన, కుమార్, నాగరాజు,మల్లికార్జునతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బాబ్జాన్, పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: టీ. సదుం, తవళం పంచాయతీలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయన వారికి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, అమూల్యనాథ్‌రెడ్డి, రెడ్డిపీరా, దొరస్వామి, హోం శీనా పాల్గొన్నారు.



బీఎస్ మక్బూల్ సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



కదిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు



గాండ్లపెంట పాత కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కదిరి టౌన్: పట్టణంలోని బస్టాండు ఏరియాలో ఉన్న దుకాణాలు, ఆమీన్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేమల ఫయాజ్, కొమ్ము విజయ భాస్కర్, అడ్వొకేట్ సీవీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మలమీదపల్లి పంచాయతీలో స్థానిక నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నల్లచెరువు: తలమర్లవాండ్లపల్లి, నల్లచెరువు మేజర్ పంచాయల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లోని ప్రతి గడపకూ వెళ్లి హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సుమియా, జొన్నా సుజాత, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, అగ్రీ అడ్వైజరీ చైర్మన్ ముస్తఫా, మైనార్టీ జిల్లా కార్యదర్శి నజీర్, రైతు సంఘం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, మౌలాలి,జొన్నా రామమూర్తి, బావాఖాన్, రఫీ, ఆకుల శ్రీనివాసులు, మంజునాథ నాయుడు, అల్లాపల్లి రామాంజనేయులు, సూర్యనారాయణరెడ్డి, రామచంద్రా, డీజే ఈశ్వర్‌రెడ్డి, హనుమంతురెడ్డి, అరిటి ఖాసీం, చిన్నపల్లి హరి,దేవిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కడపల భాస్కర్‌రెడ్డి రామమోహన్‌రెడ్డి, డి.వెంకటరమణ, మహ్మద్‌రఫి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



నల్లచెరువులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కేతిరెడ్డిని మరోసారి గెలిపించండి



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సుప్రియ



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి వసుమతి

ధర్మవరం అర్బన్: నియోజకవర్గ అభివృద్ధి కోసం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి కేతిరెడ్డి సుప్రియ, ఎమ్మెల్యే సోదరుడు, వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి సతీమణి వసుమతి ప్రజలను కోరారు. పట్టణంలోని 16వవార్డు గీతానగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మక్బూల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



35వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్



కాళసముద్రంలో ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి బీఎస్ దిల్షాద్‌పర్వీన్ ప్రజలనురు. సోమవారం పట్టణంలోని 35వ వార్డులో నాయకులు పరికి గౌస్ బాషా,అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారురు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా సాదిక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, నాయకులు ఫైరోజ్, అబ్దుల్ హమీద్, సనావుల్లా, హిదయత్ ఖాన్, ఖలీద్ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: కాళసముద్రం గ్రామంలో సోమవారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మధుసూధన్ రెడ్డి, నాయకులు సుధీర్‌రెడ్డి,యువజన విభాగం జిల్లా కమిటీ వైస్ ప్రెసిడెంట్ మణిరెడ్డి సీతన, ముబారక్‌తో పాటు పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

నల్లచెరువు: కె.పూలకుంట గ్రామంలో సోమవారం ఎస్‌ఐ లింగన్న ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ గ్రామంలో శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అనంతరం సిబ్బందితో కలిసి కదిరి–మదనపల్లి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గుర్తుతెలియని 60 ఏళ్ల వయసున్న వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సంజయ్‌నగర్‌లోనున్న బీఎస్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 7, 8 తేదీల్లో రెండురోజులపాటు ఫెసిలిటేషన్ సదుపాయం ఉంటుందన్నారు. ఏపీఓలతోపాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే వారందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఓలు, ఏపీఓలకు సాయికృప జూనియర్ కళాశాలలో 4,6 తేదీలలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయగా మొదటి రోజు 277 మంది రెండోరోజు 355మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారని తెలిపారు.

నేడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటన

చెన్నేకొత్తపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలంలో పర్యటించనున్నట్లు జెడ్పీటీసీ గోవిందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగసముద్రం, బసినేపల్లి, ప్యాదిండి తదితర పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.